



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
ఫిబ్రవరి 13, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## ఓబీసీల కలను నిజం చేస్తాం

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్: రాష్ట్రంలో నిర్వహించిన సమగ్ర సామాజిక, ఆర్థిక, కులగణన సర్వేలో పాల్గొనని వారి కోసం మరోసారి సర్వే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తద్వారా వారి వివరాలను కూడా సేకరించనుంది. ఈ నెల 16 నుంచి 28 వరకు ఈ సర్వే నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు, రిజర్వేషన్లకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమావేశం జరిగింది. ఈ భేటీలో తీసుకున్న నిర్ణయాలను.. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, సీఎస్ శాంతికుమారి,

(మిగతా 2వ పేజీలో)



## మరో విడత కులగణన సర్వే నిర్వహణకు సర్కారు నిర్ణయం

- బీసీలకు 42% రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామని ప్రకటన
- అసెంబ్లీలో, పార్లమెంటులో ఈ బిల్లు ఆమోదానికి సమయం పట్టే చాన్స్
- అప్పటివరకు ఎన్నికలు జరిగే అవకాశం లేనట్టే
- మే లేదా జూన్‌లో ఒకేసారి పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించవచ్చనే అంచనా
- సీఎం రేవంత్ ఆధ్వర్యంలో 'స్థానిక' ఎన్నికలపై చర్చ
- తమిళనాడు తరహాలో తెలంగాణలోనూ రిజర్వేషన్లు పెంచేలా కేంద్రాన్ని కోరాలని నిర్ణయం!

హైదరాబాద్: రాష్ట్రంలో 'స్థానిక' ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశం కనిపించడం లేదు. వారంలో ఎన్నికల షెడ్యూల్ వచ్చేస్తుందని, బీసీ రిజర్వేషన్లు ఖరారు కావడమే తరువాయి అన్నంతగా నెలకొన్న ఉత్కంఠ ఒక్కసారిగా చల్లారిపోయింది. రాష్ట్రంలో మరో విడత కులగణన సర్వే నిర్వహణకు సర్కారు నిర్ణయించడం, బీసీలకు 42% రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని భావించడమే దీనికి కారణం. బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో, పార్లమెంటులో బిల్లు ఆమోదానికి సమయం పట్టే అవకాశం ఉందని, దీనితో మే లేదా జూన్ నాటికి 'స్థానిక'ఎన్నికలు జరగవచ్చని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి.

**మరో విడత కులగణన సర్వే..**

రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేలో పాల్గొనని 3.1 శాతం (దాదాపు 16 లక్షల మంది) వివరాల నమోదు కోసం మరో విడత సర్వే నిర్వహించాలని నిర్ణయించామని సీఎం రేవంత్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం తర్వాత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాకు చెప్పారు. ఆ సర్వే తర్వాత


(మిగతా 2వ పేజీలో)



## తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ

### తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తం

## తెలంగాణ సచివాలయంలో ఊడిపడ్డ పెచ్చులు



## రాజ్యసభకు కమల్ హాసన్?



చెన్నై : సీనియర్ నటుడు కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లనున్నారనే చర్చ తమిళనాట జోరుగా నడుస్తోంది. సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్దతు ప్రకటించిన ఆయన.. డీఎంకే అభ్యర్థుల తరఫున ప్రచారం చేశారు. ఆ ఎన్నికల్లో మొత్తం 39 సీట్లను కూటమి కైవసరం చేసుకుంది. దీంతో ఆయన్ను పెద్దల సభకు నామినేట్ చేయాలని డీఎంకే

(మిగతా 2వ పేజీలో)




## హెచ్-1బీ వీసాదారులకు అలర్ట్!

## మహా కుంభ్‌కి 2 కోట్ల మంది



PTI

ప్రయాగ్‌రాజ్: మహా కుంభ మేళాలో మాఘి పూర్ణిమను పురస్కరించుకుని బుధవారం సాయంత్రం 6 గంటల సమయానికి సుమారు 2 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు యూపీ ప్రభుత్వం తెలిపింది. జనవరి 29వ తేదీన పుణ్య స్నానాల సమయంలో చోటుచేసుకున్న విషాదం నేపథ్యంలో ఈసారి ఏర్పాట్లను కట్టుదిట్టంగా చేశామని తెలిపింది. సీఎం యోగి ఆదిత్యనాథ్ ఉదయం 4 గంటల నుంచే లక్నోలోని తన నివాసంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారని వివరించింది. త్రివేణీ సంగమంతోపాటు ఇతర ఘాట్ల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని, కార్యక్రమం ప్రశాంతంగా ముగిసిందని తెలిపింది. హెలికాప్టర్ ద్వారా భక్తులపై పూలవాన కురిపించామంది. మాఘి పూర్ణిమ స్నానంతో నెలపాటు కఠోర దీక్షలు చేసిన కల్పవాసీలు సుమారు 10 లక్షల మంది మహాకుంభ్‌ను వీడి వెళ్లనున్నారు. ట్రాఫిక్ నిబంధనలను అనుసరిస్తూ, నిర్దేశించిన పార్కింగ్ ప్రాంతాలను ఉపయోగించుకోవాలని వీరికి సూచించింది. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు కుంభ్ ఎస్ఎస్‌పీ రాజేశ్ ద్వివేదీ చెప్పారు. ఆపరేషన్ చతుర్భుజ్‌లో భాగంగా 2,750 హైటెక్ కెమెరాలు, డ్రోన్లు, యాంటీ డ్రోన్ వ్యవస్థలను ఉపయోగించుకుని 24 గంటలూ నిఘా కొనసాగించినట్లు వివరించారు. మహాకుంభ్ ప్రాంతాన్ని మంగళవారం 4 గంటల నుంచే నో వెహికల్ జోన్‌గా ప్రకటించారు. సాయంత్రం 5 గంటల నుంచి ప్రయాగ్‌రాజ్ నగరాన్ని సైతం నో వెహికల్ జోన్‌గా ప్రకటించారు. ఇందులో అత్యవసర, ఎమెర్జెన్సీ సేవలకు మాత్రం మినహాయింపు కల్పించారు. పబ్లిక్, ప్రైవేట్ వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ సదుపాయం కల్పించారు. అన్ని టోల్‌ప్లాజాల వద్ద రాకపోకలను క్రమబద్ధీకరించారు. భక్తుల కోసం ప్రతి 10 నిమిషాలకొకటి చొప్పున అదనంగా 1,200 బస్సులను అందుబాటులోకి తెచ్చారు. 26వ తేదీ వరకు కొనసాగే మహాకుంభ్‌లో చిట్టచివరి అమృత్ స్నాన ఘట్టం మహాశివరాత్రి రోజున ఉంటుంది. మాఘి పూర్ణిమ సందర్భంగా బుధవారం రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ, తల్లి కోకిలా బెన్, కుమారులు, కోడళ్లు, మనవడు, మనవరాలు తదితరులతో కలిసి త్రివేణీ సంగమంలో స్నానాలు చేశారు. అదేవిధంగా, దిగ్గజ క్రికెటర్ అనిల్ కుంబ్లే, ఆయన భార్య పుణ్యస్నానాలు చేశారు. వీఐపీ ప్రొటోకాల్స్‌ను బుధవారం నిలిపివేయడంతో కుంబ్లే దంపతులు మిగతా భక్తుల మాదిరిగానే పడవలో త్రివేణీ సంగమానికి పడవలో చేరుకుని, పూజలు చేశారు.


## హోంగార్డులకు జీతాలివ్వకపోవడం సిగ్గుచేటు

### సీఎం రేవంత్ ఏం జవాబు చెబుతారు?: హరీశ్‌రావు



## భూదాన్ భూములకు పట్టాలు ఎలా ఇచ్చారు?

### 103 ఎకరాలను నిషేధిత జాబితాలోకి చేరుస్తూ ఇచ్చిన మెమో ఇవ్వండి: హైకోర్టు



# ప్రజా ప్రభుత్వంపై పంచాయతీ కార్యదర్శులు అందరికీ సంపూర్ణ విశ్వాసం ఉంది

## ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## గ్రామపంచాయతీ కార్యదర్శుల అసోసియేట్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఎం.ఏ ఫాహీం







యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : గ్రామపంచాయతీ కార్యదర్శుల సమస్యలు ప్రజా ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం దాటిన గ్రామపంచాయతీ కార్యదర్శి ల సమస్యలను పరిష్కరించలేదన్నారు. గ్రామ పంచాయతీల ఆర్థిక భారం కార్యదర్శుల మీద మోపడం బాధాకరం అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శుల ప్రతి వ్యక్తికి ప్రతి కుటుంబానికి రైతులు, కూలీలు, మహిళలు, వృద్ధులు ,వికలాంగులు అనాధలు పేదవారు, బడుగు బలహీన వర్గాలు, షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగలు అన్ని వర్గాల ప్రజలతో ప్రభుత్వం తరపున అనుసంధానం అవుతారని. తీవ్రమైన పని ఒత్తిడి నిధులు లేక దాదాపు సంవత్సరం కాలం నుంచి సర్పంచ్ పదవి కాలం ముగిసినప్పటికీ నుంచి గ్రామపంచాయతీల ఆర్థిక భారం కార్యదర్శుల మీద మోపడం రోజువారి గ్రామాలలో పనులకు కార్యదర్శులు అప్పులు చేసి ఉన్నత అధికారుల ఒత్తిడితో తట్టుకోలేక గ్రామ ప్రజలు ఎటువంటి ఆటంకం కలగకుండా పనులు నిర్వహిస్తూ అప్పుల పాలయ్యారు. ఆర్థిక ఇబ్బందులతో దాదాపు 42 మంది పంచాయతీ కార్యదర్శులు ప్రాణాలు కోల్పోయారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కార్యదర్శుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే తగు చర్యలు చేపట్టి పంచాయతీ కార్యదర్శిల సమస్యలపై ఉన్న స్థాయి కమిటీ నియమించి కార్యదర్శులు సమస్యలను పరిష్కరించాలన్నారు

**తీవ్రమైన పని భారం**

గ్రామాల్లో పారిశుద్ధం, తాగునీటి సరఫరా, వీధిలైట్లు దాదాపుగా 50 పైగా రిజిస్టర్ల నిర్వహణ కాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు. గ్రామపంచాయతీల సమావేశాలు పంచాయతీ పాలకవర్గంతో అనుసంధానం కలెక్టర్ ఆదేశాలతో నిర్వహించే అదనపు పనులకు తీరమైన ఒత్తిడికి కార్యదర్శులు గురవుతున్నారని అన్నారు. ఉపాధి హామీ పనులు ఆఫీసర్ వంటి ఎలక్షన్ పనులు వంటి అదనపు పనులు అప్పగించడం వలన తీవ్రమైన పని ఒత్తిడి లోన్ అవుతున్నారు. ఉపాధి హామీ పనులను పర్యవేక్షించాలని కార్యదర్శులకు బాధ్యతలు అప్పగించారు ఉపాధి హామీ పనులతో పాటు అదనంగా రోజువారి కార్యక్రమాలు నిర్వహిస్తున్న పర్యవేక్షణ లోపం అనే సాకుతో సోషల్ ఆడిట్లో వేల రూపాయల జరిమాణాలు విధించడం సూచనియమన్నారు. ప్రజా పాలన కార్యక్రమాల నిర్వహణ ఇటీవల జరిగిన కులగణన సర్వే ప్రస్తుతం నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇల్లు సర్వే. రేషన్ కార్డు సర్వే. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ఇలా అన్ని కార్యక్రమాలు పంచాయతీ కార్యదర్శులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. కానీ వారికి వారి శ్రమకు తగ్గిన ఫలితం లభించడం లేదని అన్నారు.

**ప్రజా ప్రభుత్వంపై పంచాయతీ కార్యదర్శులు అందరికీ సంపూర్ణ విశ్వాసం ఉంది**

సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి పంచాయతీ కార్యదర్శిల అన్ని సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి మా సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు గ్రామపంచాయతీ కార్యదర్శుల అసోసియేట్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఎం. ఏ ఫాహీం

# తెలంగాణ సచివాలయంలో ఊడిపడ్డ పెచ్చులు

హైదరాబాద్: తెలంగాణ సచివాలయ నిర్మాణంలో లోపాలు కలకలం రేపుతున్నాయి. పీవోపీ పార్టిషన్ స్వల్పంగా కూలింది. పెచ్చులు ఊడిపడ్డాయి. సీఎం ఛాంబర్ అంతస్తులో పెచ్చులు ఒక్కసారిగా ఊడిపడి.. రామగుండం మార్కెట్ కమిటీ ఛైర్మన్ కారుపై పడ్డాయి. కారులో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. పెచ్చులు ఊడిపడడంతో ఉద్యోగులు ఆందోళన చెందారు. పీఓపీ పెచ్చులు ఊడి పడటంతో అధికారులు, భద్రతా సిబ్బంది అప్రమత్తం అయ్యారు. ఇటీవలే కొత్తగా నిర్మించిన తెలంగాణ సచివాలయం పీఓపీ కూలడం చర్చనీయాంశంగా మారింది. సచివాలయ నిర్మాణ లోపాలపై చర్చ జరుగుతోంది.

**ఘటనపై స్పందించిన సచివాలయ నిర్మాణ సంస్థ**

సెక్రటేరియట్ పెచ్చులు ఊడిన ఘటనపై షాపూర్?జీ పల్లోంజీ నిర్మాణ సంస్థ స్పందించింది. రెగ్యులర్ డిపార్ట్‌మెంట్ పనుల్లో భాగంగా కేబుల్, లైటింగ్ కోసం పనులు చేపట్టినట్లు పేర్కొంది. నిర్మాణం ప్రాబ్లం కాదని.. అది కాంక్రీట్ వర్క్ కాదని తెలిపింది. స్ట్రక్చర్‌కు ఎలాంటి ఇబ్బంది లేదని.. ఊడి పడింది జీఆర్సీ ఫ్రేం. ఇటీవల లైటింగ్ కోసం, కొత్త కేబుల్స్ కోసం జీఆర్ఎసీ డ్రిల్ చేస్తున్నారు.. దదీంతో జీఆర్సీ డ్యామేజ్ అవుతుంది. స్ట్రక్చర్ నిర్మాణం పూర్తయి రెండేళ్లు అవుతోంది. ఎలాంటి నాణ్యత లోపం లేదు. మేము ఘటనపై రివ్యూ చేస్తున్నామని ఆ సంస్థ వెల్లడించింది.







## హెచ్-1బీ వీసాదారులకు అలర్ట్!

వాషింగ్టన్ : 2025-26 ఆర్థిక సంవత్సరానికి హెచ్-1బీ వీసా క్యాప్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ జనవరి 7 నుంచి ప్రారంభమై మార్చి 24న ముగియనున్నట్లు యునైటెడ్ స్టేట్స్ సిటిజన్‌షిప్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ విభాగం అధికారికంగా ప్రకటించింది. భారత్ నుంచి ఎక్కువ డిమాండ్ ఉండే హెచ్-1బీ వీసా ఉద్యోగులకు ఆయా కంపెనీలు స్పాన్సర్ చేస్తుంటాయి. అందుకు అయ్యే ఈ-రిజిస్ట్రేషన్ ఛార్జీలు భారీ మొత్తంలో చెల్లించుకోవాల్సి ఉంది. ఉద్యోగికి ఏదైనా సంస్థ హెచ్-1బీ వీసా ఇచ్చేందుకు ఈ-రిజిస్ట్రేషన్ చేయాలంటే కంపెనీలు పది డాలర్లు చెల్లించాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు ఆ కంపెనీలే ఏకంగా ఏడాదికి 125 డాలర్ల రుసుము చెల్లించాల్సి వస్తుందని పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. గతేడా జోబైడెన్ ప్రభుత్వం బెనిఫిషియరీ సెంట్రిక్ సిస్టమ్‌ను ప్రారంభించింది. ఆ విధానం ఈ ఏడాది కొనసాగుతుంది. ఈ విధానంలో ప్రతి దరఖాస్తుదారుడి తరఫున ఎన్ని రిజిస్ట్రేషన్లు చేసినా ఒక్కసారి మాత్రమే అతడి పేరు లాటరీలో నమోదవుతుంది.

# ఓబీసీల కలను నిజం చేస్తాం

ఉద్యాన పరిశోధనా కేంద్రాలలో కొత్తగా ఉద్యోగాలను కూడా సృష్టించారు అందులో ప్రతీ ప్రాంతీయ కార్యాలయంలో ఒక పరిపాలనా అధికారి ఒక సూపరింటెండెంట్ ఒక ఆర్టిస్ట్ కమ్ ఫోటోగ్రాఫర్ మరియు ఇతర మొత్తం 11 నాన్ టీచింగ్ ఉద్యోగాలు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఆ ఉత్తర్వులలో వారి జీతాలు రాష్ట్ర బడ్జెట్ (రెవిన్యూ) నుండి చెల్లించాలని మరియు పరిపాలనా అధికారి పోస్ట్ ప్రభుత్వం నుండి మంజూరు కాలేదని పరిపాలనా అధికారి నియామకం అయినప్పుడు విశ్వావిద్యాలయానికి తెలపాలని అప్పుడు పరిపాలనా అధికారి జీతం ఎలా చెల్లించాలో చెప్పబడుతుందని వివరించారు.ప్రభుత్వం మంజూరు చెయ్యకుండానే మూడు మూడు ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా కేంద్రాలకు మూడు పరిపాలనా అధికారి మూడు సూపరింటెండెంట్ మూడు ఆర్టిస్ట్ కమ్ ఫోటోగ్రాఫర్ మరియు ఇతర నాన్ టీచింగ్ కు సంబంధించిన పోస్టు సృష్టించి కేటాయించారు. అసలు లేని పోస్టులను ప్రభుత్వం మంజూరు చెయ్యకుండా ఫైనాన్స్ డిపార్ట్మెంట్ అనుమతి లేకుండా ఎలా కేటాయించారో తెలియట్లేదు. పూర్తిస్తాయి వైస్ ఛాన్సలర్ నియమించబడకముందే ఇంచార్జి వైస్ ఛాన్సలర్ మరియు ఇంచార్జి రిజిస్ట్రార్ ఇలాంటి విధానపరమైన నిర్ణయాలు తీసుకునే అధికారం లేదు. అంతేగాకుండా ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ఎలాంటి నోటిఫికెషన్లు ఇవ్వరాదని తెలిసింది తిరుపతి లోని శ్రీ వెంకటేశ్వర వేటరినరీ యూనివర్సిటీ లో ఇంచార్జి వైస్ ఛాన్సలర్ టీచింగ్ స్టాఫ్ కు సంబందించిన కెరీర్ అడ్వాన్స్మెంట్ స్కీం కింద నోటిఫికేషన్ ఇవ్వగా దాన్ని సవాలు చేస్తూ కోర్టు నందు కేస్ నడుస్తుంది అలాంటిది ఉద్యాన విశ్వావిద్యాలయంలో ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ఏకంగా ప్రభుత్వం నుండి ఎలాంటి పోస్టు మంజూరు కాకుండానే కొత్త కార్యాలయాలకు పోస్టు కేటాయించడం ఆశ్చర్యంగా ఉంది. కొత్తగా కార్యాలయాలు ఏర్పాటు చెయ్యాలన్నా లేని అధికారాలు కల్పించాలన్న పూర్తిస్తాయి వైస్ ఛాన్సలర్ ఉండాలి, అన్ని విధానపరమైన నిర్ణయాలు బోర్డు నందు ఆమోదం పొందడం తప్పనిసరి. ప్రభుత్వం మంజూరు చెయ్యకుండానే కొత్త ఉద్యోగాలు సృష్టించే అధికారం ఇంచార్జి వైస్ ఛాన్సలర్ కు ఇంచార్జి రిజిస్ట్రార్ కు లేదు. అంతేగాకుండా కొత్తగా ఏర్పాటు చేస్తున్న ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా కేంద్రాలకు మూడు పరిపాలనా అధికారి పోస్ట్ కేటాయింపు 26-11-2024 తేదీన జరిగిన 65వ విశ్వావిద్యాలయం బోర్డు నందు తీర్మానం జరగలేదని తెలిసింది. బోర్డు నందు తీర్మానం జరగకుండానే బోర్డు నందు తీర్మానం జరిగినట్లు ఉత్తర్వులందు కనబరచడం చర్చంసనియామయ్యింది. పూర్తిస్తాయి వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ లేకుండా కొత్తగా కార్యాలయాలు ఏర్పాటు చెయ్యడం ప్రభుత్వ మంజూరు లేకుండా పోస్టు కేటాయించడం సరికాదు. కొందరు నాన్ టీచింగ్ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించి పదవులు కట్టబెట్టడానికి ఇంచార్జి వైస్ ఛాన్సలర్ మరియు ఇంచార్జి రిజిస్ట్రార్ ఇలాంటి లేని పోస్టు సృష్టిస్తున్నారు ప్రభుత్వ వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిసింది. అలాగే కొత్త రీజినల్ అకౌంట్స్ ఆఫీసులు కూడా ఏర్పాటు చేసి అక్కడ కూడా కొన్ని పోస్టు కేటాయిస్తూ నిర్ణయాలు తీసుకొంటున్నారని తెలిసింది. ఏదేమైనా ఇలాంటి నిర్ణయాలు ఎవరికి మేలు చెయ్యడానికి తీసుకున్నారో తెలల్సిఉంది.

# రాజ్యసభకు కమల్ హాసన్?

భావిస్తోందన్నది ఆ ప్రచార సారాంశం. ఈ ఏడాది జూన్‌లో రాజ్యసభ నుంచి ఆరు సీట్లు ఖాళీ కానున్నాయి. అయితే ఎన్నికల్లో మద్దతు ప్రకటించిన కమల్‌ను రాజ్యసభకు పంపే యోచనలో డీఎంకే అధినేత, ముఖ్యమంత్రి స్టాలిన్ ఉన్నారట. తాజాగా.. బుధవారం తమిళనాడు మంత్రి పీకే శేఖర్‌బాబు కమల్ హాసన్ నివాసానికి వెళ్లారు. ఈ నేపథ్యంలో ఈ ప్రచారం మరింత ఊపందుకుంది. మరోవైపు కమల్ పార్టీ మక్కల్ నీది మయ్యమ్(%వీచీవీ%) ప్రతినిధి మురళి అప్పాస్.. తమ పార్టీకి ఓ రాజ్యసభ సీటు దక్కబోతుందనే విషయాన్ని ధృవీకరించారు. అయితే అది ఎవరనేది పార్టీ అధ్యక్షుడు కమల్ హాసనే నిర్ణయిస్తారని తెలిపారాయన. శేఖర్‌బాబుతో కమల్ జరిపిన చర్చల సారాంశాన్ని ఆయన మీడియాకు వివరించేందుకు నిరాకరించారు. 2018, ఫిబ్రవరి 21వ తేదీన కమల్ హాసన్ ఎన్ఎంఎం పార్టీని మధురైలో స్థాపించారు. అప్పటి నుంచి ఏ ఎన్నికల్లోనూ ఆ పార్టీ ప్రభావం చూపెట్టలేకపోయింది. 2019 సార్వత్రిక ఆయన పార్టీ పోటీ చేసినప్పటికీ. ఆశించిన ఫలితం సాధించలేకపోయింది. అయితే.. ఓటు షేర్ మాత్రం 3.72 శాతం దక్కించుకుంది. మరీ ముఖ్యంగా చెన్నై, కోయంబత్తూరు, మధురైలో భారీగా ఓట్లు పడ్డాయి. అయితే గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం ఆ పార్టీ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లోనూ పోటీ చేసినా.. ఒక్క సీటు గెలవలేకపోయింది. కోయంబత్తూరులో పోటీ చేసిన కమల్.. బీజేపీ అభ్యర్థి వనతిశ్రీనివాసన్ చేతిలో 1,728 ఓట్ల మెజారిటీలోఓటమి పాలయ్యారు. 2022 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసినా.. 140 స్థానాలకు ఒక్కటి కూడా గెలవలేకపోయింది.



## కుంభమేళా స్నానం... జన్మజన్మల పుణ్యఫలం

**::: బిజెపి కార్యవర్గ సభ్యుడు నర్సింగ్ గౌడ్**



వార్త మిర్రర్, హైదరాబాద్ : కుంభమేళా లో పవిత్ర స్నానాన్ని ఆచరించడం ద్వారా చేసిన పాపాలన్నీ పోతాయని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యుడు కొయ్యాడా నర్సింగ్ గౌడ్ అన్నారు. బుధవారం నాడు కొయ్యాడ నర్సింగ్ గౌడ్ తన సతీమణి శోభారాణి తో కలిసి కుంభమేళాలో పవిత్ర స్నానాన్ని ఆచరించారు. వీరితోపాటు కుంభమేళాలో పవిత్ర స్నానాన్ని ఆచరించిన వారిలో సంతోష్ చారి, మాధవి, మధుసూదన్, లత, ప్రశాంత్, తులసి రేఖ తదితరులు ఉన్నారు. నగరం నుంచి మీరంతా రాజధాని ఎక్స్ప్రెస్ ద్వారా కుంభమేళా లో పవిత్ర స్నానాన్ని ఆచరించడానికి బయలుదేరి వెళ్లారు.

## అక్రమ నిర్మాణాలతో టౌన్ ప్లానింగ్ 'నజర్ '

**సెల్లార్ కూలి ముగ్గురు కూలీల మృత్యువాత అలెర్ట్ అయినా అధికారులు**

**అక్రమ నిర్మాణాల పై ప్రత్యేక దృష్టి... భవన నిర్మాణదారులకు నోటీసులు జారీ**

**హయత్ నగర్ సర్కిల్లో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు**

**మొద్దు నిద్రలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, న్యాక్ ఇంజనీర్లు**

( వార్త మిర్రర్, ఎల్బీనగర్ )




అక్రమ నిర్మాణాలపై హయత్ నగర్ సర్కిల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇటీవల హయత్ నగర్ సర్కిల్ పరిధిలోని ఎల్బీనగర్ లో సెల్లార్ కూలి ముగ్గురు కూలీలు మృత్యు వాత పడడంతో లెఫ్ట్ అయిన అధికారులు, అక్రమ నిర్మాణాలపై కోరాడ జులిపించే పెంచే పనిలో నిమగ్నమయ్యారు. అక్రమ నిర్మాణాల జాబితాను సేకరించి, నోటీసులను జారీ చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య పర్యవేక్షణలో టౌన్ ప్లానింగ్ ఏసిపి విజయశ్రీ, టీపీఎస్ అక్బర్ అహ్మద్ లు టౌన్ ప్లానింగ్ సిబ్బంది అక్రమ నిర్మాణాలను గుర్తించే పనిలో తల మునుకలవుతున్నారు. అక్రమ నిర్మాణాలకు గతంలో జారీ చేసిన నోటీసులు, ప్రస్తుతం ఇప్పుడు ఆ భవనాలు ఈ దశలో ఉన్నాయన్న దానిపై ఆరా తీసి నివేదిక రూపొందిస్తున్నారు. కొత్తగా నిర్మాణంలో ఉన్న వాటికి నోటీసులు జారీ చేసి, కూల్చివేతలకు రంగం సిద్ధం చేస్తున్నారు. హయత్ నగర్ సర్కిల్ లో ఇబ్బడి మబ్బడిగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయనేది నిర్వివాదంశం. ప్రధాన రహదారి వెంటనే కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను గుర్తించి అడ్డుకోలేని అచేతనవస్థలో మున్సిపల్ విజిలెన్స్ అండ్ టాస్క్ ఫోర్స్ విభాగం ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలను గుర్తించి అడ్డుకునేది గత ప్రభుత్వ హయాంలో న్యాక్ ఇంజనీరింగ్ వ్యవస్థను టౌన్ ప్లానింగ్ విభాగంలో ప్రవేశపెట్టారు. వీరు ఎక్కడెక్కడ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయో గుర్తించి, ప్రతిరోజు నివేదిక అందజేయాల్సి ఉంటుంది. మరి ఇబ్బడి ముబ్బడిగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతుంటే న్యాక్ ఇంజనీర్లు ఏమి చేస్తున్నారనేది ప్రశ్నార్థకంగా కాగా,జోనల్ కమిషనర్ పర్యవేక్షణలో కొనసాగే విజిలెన్స్ అండ్ టాస్క్ ఫోర్స్ అధికారులు ఎందుకు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదన్నది హాట్ టాపిక్ గా మారింది.

# సగర శంఖారావం బహిరంగ సభను విజయవంతం చేద్దాం

### తెలంగాణ సగర యువజన సంఘం నాయకుల పిలుపు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

హైదరాబాద్, సోమాజిగూడ ప్రెస్ క్లబ్: తెలంగాణ సగర యువజన సంఘం ఆధ్వర్యంలో సగర శంఖారావం బహిరంగ సభ ఫిబ్రవరి 16న, మధ్యాహ్నం 3 గంటలకు, నాగర్‌కర్నూల్ లో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సంఘం యువజన సంఘం అధ్యక్షుడు మార్కా సురేష్ సాగర్, ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సాగర్, కోశాధికారి సందపట్ల సాయి గణేష్ సాగర్ మీడియాతో మాట్లాడుతూ మార్కా సురేష్ సాగర్, అధ్యక్షుడుసగర కుల అభివృద్ధి కోసం మనం అన్ని రంగాల్లో ముందుకు రావాల్సిన అవసరం ఉంది. మన హక్కులను సాధించడానికి, రిజర్వేషన్లు, ఉపాధి అవకాశాలు, మత్స్యకార, గౌడ్, యాదవ సంఘం తరహాలో ప్రత్యేక పథకాలు తీసుకురావడానికి ఈ సభ ఒక పెద్ద మైలురాయి కానుంది. మన ఐక్యతే మన బలం. ప్రతి ఒక్కరు తప్పకుండా హాజరై, మన ధీటైన గళాన్ని ప్రభుత్వానికి వినిపిద్దాం!"ఉప్పరి మహేందర్ సాగర్, ప్రధాన కార్యదర్శిసమాజంలో మన హక్కులు కాపాడుకోవడానికి, ప్రభుత్వం మన సమస్యలను పరిష్కరించేందుకు న్యాయబద్ధంగా ముందుకు రావాల్సిన అవసరం ఉంది. విద్య, ఉపాధి, ఆర్థిక వనరుల్లో మనకు సరైన అవకాశాలు లభించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే సమయం ఇది. మన సమూహబలం, మన సంఘటితం చూపించేందుకు ఈ సభలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలి."సందపట్ల సాయి గణేష్ సాగర్, కోశాధికారిఈ సదస్సు ద్వారా సగర యువత భవిష్యత్ దిశగా మరింత చైతన్యవంతంగా ముందుకు వెళ్లాలి. మన యువతకు ఉపాధి అవకాశాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని, సగర ఫెడరేషన్ నుండి సగర కార్పొరేషన్ ఏర్పాటు, మన హక్కులను పరిరక్షించాలని ప్రభుత్వం మా న్యాయ పరమైన డిమాండ్లు వెంటనే నిర్ణయాలు తీసుకోవాలి. సగర కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తాం. ఉద్యోగాల్లో, విద్యారంగంలో ప్రభుత్వ ప్రోత్సాహం లేకుండా మన యువత వెనుకబడిపోతోంది. ఇది మన హక్కులను కోల్పోయే సమయం కాదు, దొరకాల్సినవి దక్కించుకునే సమయం. అందుకే ప్రతి సగర కుల సభ్యుడు తప్పకుండా సభకు రావాలి. మన ఐక్యతే మన బలం. ప్రభుత్వానికి స్పష్టమైన సంకేతం ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది.!సగర కులానికి చెందిన ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని సంఘ నాయకులు పిలుపునిచ్చారు.

# జిహెచ్ఎంసి జోనల్ కమీషనర్ ను కలిసి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేసిన

### వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



ఎల్బీనగర్ 12,ఫిబ్రవరి :బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నార్తు ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ అభివృద్ధికి సహకరించాలని అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల రాంబాబు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకుఎల్బీనగర్ నియోజకవర్గ శాసన సభ్యులు అభివృద్ధి దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు బి.యన్.రెడ్డి డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుల కటిక రెడ్డి అరవింద్ రెడ్డి సమక్షంలో జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు కలిసి వైదేహినగర్ నార్త్ కాలనీలోని రోడ్ నెంబర్ 12 వద్ద ఉన్న స్పోర్ట్స్ కాంప్లెక్స్ పార్క్ లో ఓపెన్ జిమ్ ఐటమ్స్ పెట్టించాలని మరియు రోడ్ నెంబర్ 1 వైదేహినగర్ నార్త్ చిల్డ్రన్ పార్క్ చుట్టూ బార్బడ్ ఫెన్సింగ్ వేయించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంటనే స్పందించి సాధ్యమైనంత త్వరలో వీటికి సంబంధించిన నిధులు మంజూరు చేయించి ఏర్పాటు చేయిస్తామని జోనల్ కమిషనర్ హామీ ఇచ్చినట్లు రాంబాబు చెప్పారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కర్నాటి అనిల్ కుమార్ చౌదరి, వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మీనారాయణ, నాగరాజా, ఆదిత్య, నరసింహ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పోగులు రాంబాబు మాట్లాడుతూ వైదేహి నగర్ నార్త్ కాలనీ అభివృద్ధికి నిరంతరము సహాయ సహకారాలు అందిస్తున్న మన నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీదేవిరెడ్డి సుధీర్ రెడ్డికి, బి.యన్.రెడ్డి నగర్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు అరవింద్ రెడ్డి కి ఓపెన్ జిమ్ ఐటమ్స్ త్వరలో మంజూరు చేయిస్తామని చెప్పిన జోనల్ కమిషనర్ కి, అసోసియేషన్ తరపున కాలనీ వాసులు తరపున ధన్యవాదాలు తెలిపారు.



# బర్డ్ ఫ్లూ లక్షణాలు పౌల్ట్రీ ఫామ్ లో ఎక్కడా లేవు అయినా అప్రమత్తంగా ఉండాలి

మిర్యాలగూడ ఫిబ్రవరి 12:- (వార్త మిర్రర్) ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ, హెచ్పిఎఐ (హైలీ పాతోజెనిక్ ఏవియన్ ఇన్ ఫ్లూ ఎంజా) సంబంధించిన లక్షణాలు మిర్యాలగూడ మండలం, పట్టణంలో పౌల్ట్రీ ఫార్మ్స్ లో ఎక్కడ లేవనీ ఆలగడప పశువైద్యశాల వైద్యాధికారి డాక్టర్ నాయిని దుర్గా రమాదేవి తెలిపారు. బుధవారం మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం, సుబ్బారెడ్డిగూడెం, రాయినిపాలెం గ్రామాల్లో కోళ్ల ఫారాలను సందర్శించి కోళ్లను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆయా కోళ్ల ఫారాలలోని కోళ్లకు ఎలాంటి లక్షణాలు లేవన్నారు. లక్షణాలు లేకుండా అకస్మాత్తుగా కోళ్లు ఎక్కువ సంఖ్యలో చనిపోయినట్లయితే గమనించి రైతులు దగ్గరలో ఉన్న పశువైద్యశాలలో సమాచారం ఇవ్వాలన్నారు. చనిపోయిన కోళ్లను రోడ్లపై , మైదానంలో పారివేయకుండా పూడ్చి పెట్టాలని ఆమె కోరారు. ప్రజలు భయాందోళనలకు గురికావద్దనీ కోడి మాంసం, గుడ్లు బాగా వండి తినాలని కోరారు.



# మిర్యాలగూడ రైల్వే స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన దక్షిణ మధ్య రైల్వే జీఎం

మిర్యాలగూడ ఫిబ్రవరి 12:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ రైల్వే స్టేషన్ ను బుధవారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బీబీనగర్ గుంటూరు రైల్వే మార్గం లో రెండో లైను ఏర్పాటు చేస్తుండగా భద్రతా తనిఖీల కోసం గాను ఆయన పర్యటించారు. మిర్యాలగూడ రైల్వే స్టేషన్ లో ఆకస్మికంగా ఆగి ప్లాట్ఫారం, టిక్కెట్ బుకింగ్ కౌంటర్ ను, పార్సిల్ కోసం తెచ్చిన వాహనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైల్వే సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఆయన వెంట గుంటూర్ డివిజనల్ రైల్వే మేనేజర్ రామకృష్ణ, సీనియర్ డీసీఎం ప్రదీప్, డిఓఎం దినేష్ కుమార్, స్టేషన్ సూపరిండెంట్ తారకేశ్వర్, కమర్షియల్ ఇన్స్పెక్టర్ సతీష్ ఉన్నారు.



# వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి, తగు సూచనలు చేసిన వ్యవసాయ అధికారి

మిర్యాలగూడ ఫిబ్రవరి 12:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డి గూడెం గ్రామంలోని పలు వరి వ్యవసాయ క్షేత్రాలను మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి ధీరావత్ సైదానాయక్ బుధవారం సందర్శించి పరిశీలించారు. అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ రాత్రి వేళల్లో చలి తీవ్రత అధికంగా ఉండడం వల్ల అగ్గి తెగులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటుందని, మెడ విరుపు తెగులు కూడా వచ్చే అవకాశాలు ఉంటుందన్నారు. యూరియా మోతాదును తగ్గించి నివారణ చర్యల కింద ట్రై సైక్లోజోలు 6గ్రాములు అజోస్ట్రోబిన్, మ్యాంగోజప్ మందులను 2.5గ్రాములు పిచికారి చేసుకోవాలని కోరారు. కాండంతొలిచే పురుగు అధికంగా ఉండడం గమనించారు. పురుగు నివారణకు కార్తప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్పీ 1.5 గ్రాములు ఇన్సిపియో (ఐసొసైక్లోసరం )6 మిల్లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ లక్షణాలు అధిక యూరియా వాడడం వలన కూడా వస్తుందని రైతులను సూచించారు. పొలాలు ఈత సమయంలో అధిక యూరియాను వాడకూడదని చెప్పారు. కార్యక్రమంలో రైతులు రంగారెడ్డి, చంద్ర రెడ్డి, రైతులు పాల్గొన్నారు.





# ఆక్రమణకు గురైన 5 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం

మిర్యాలగూడ ఫిబ్రవరి 12:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోనీ సర్వే నంబర్ 54, 55లోని సుమారు 5 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని శుభ్రం చేసి స్వాధీనం చేసుకున్నట్టు మిర్యాలగూడ తహసిల్దార్ ఎన్.హరిబాబు తెలిపారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ కొత్తగూడెం గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ల సముదాయం, ఆరోగ్య ఉప కేంద్రం, అంగ్వాడీ కేంద్రం భవనాల వద్ద కొంత ఆక్రమణకు గురై ఉండగా మరి పిచ్చి మొక్కలు, చెట్లు పెరిగి చెత్తా చెదారంలో ఉంది. ఆక్రమించి గడ్డివాములు, పెంట వేసిన వారు తొలగించాలని కోరామన్నారు. భూమి శుభ్రం చేసి ప్రభుత్వ కార్యాలయాలు గాని విద్యా సంస్థలు నిర్మించేందుకు ప్రతిపాదిస్తామని తహశీల్దార్ తెలిపారు. ఆయన వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్లు టి.రామకృష్ణ, సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.



# ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ఆవిష్కరించిన

### ప్రముఖ సీనియర్ న్యాయవాది ఏ రామ్మోహన్ సాగర్

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) హయత్ నగర్, బి ఎన్ రెడ్డి, మునగనూరు సగర సభ్యులు, మరియు న్యాయవాదుల సమక్షంలో ప్రముఖ సీనియర్ న్యాయవాది ఏ రామ్మోహన్ సాగర్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ సాగర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ సేవలను కొనియాడుతూ అనాథలకు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఎంతోమంది నిరుపేదల విద్యార్థులకు చేయూతనిస్తూ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు

# సగరుల హక్కుల సాధనకై సగర శంఖారావం సభను విజయవంతం చేద్దాం

### - తెలంగాణ రాష్ట్ర సగర సంఘం సోషల్ మీడియా ఇంచార్జ్-లావణ్య శ్రీరామ్ సగర



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

సగరుల హక్కుల సాధనకై..మన పిల్లల భవిష్యత్తు కోసం రాజ్యాధికారం కోసం. మన బతుకులు మార్పు కోసం విద్యార్థుల రిజర్వేషన్ల కోసమై -మేమెంతో మాకంతా అనే ప్రతిపాదికన రాబోయే ఎలక్షన్లలో హక్కులు కల్పించాలని ప్రభుత్వానికి మన మాట ఈ సగర శంఖారావం బహిరంగ సభ వేదిక పైనుండి వినిపించాలి.ఇది ఒక పోరాటం ప్రభుత్వంతో అగ్రకులాలపై ఐక్యతను చాటే మహావకాశం ఇలాంటి ఒక గొప్ప కార్యక్రమాన్ని తలపెట్టిన రాష్ట్ర సగర సంఘం జిల్లా సగర సంఘానికి మనందరం సగర జాతి ఐక్యతను చాటుతూ కులాభివృద్ధిలో భాగంగా ఈ సగర శంఖారావం సభను విజయవంతం చేద్దాం లావణ్య శ్రీరామ్ సగర



# ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో కెసిఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన-కర్నే బ్రదర్స్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) ఎర్రవెల్లి లోని కెసిఆర్ వ్యవసా క్షేత్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన. బిఆర్ఎస్ అధికార ప్రతినిధి కర్నే అరవింద్, ఈ సందర్భంగా కర్నే అరవింద్ మాట్లాడుతూ కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ విషయాలను పాలుపంచుకున్నానని. ప్రజా పాలన పై ప్రజలకు ఉన్న వ్యతిరేకత గురించి కూడా మాట్లాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నే రాహుల్ పాల్గొన్నారు



# గణేష్ టెంపుల్ ఎదురుగా ఉన్న పార్కు అభివృద్ధి కోసం కృషి

### - కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి

ఎల్బీనగర్,12 ఫిబ్రవరి: వనస్థలిపురం డివిజన్ పరిధిలోని కాలనీలలో మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వ నుండి లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించినట్లు డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. బుధవారం పార్కు అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు వనస్థలిపురం గణేష్ టెంపుల్ లో ఎదురుగా ఉన్న బిజినెస్, హెచ్ఎండిఏ పార్క్ ని వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి సంబంధిత హెచ్ఎండిఏ ఆఫీసర్ రంజిత్, కాంట్రాక్టర్ తో కలసి పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తన పదవీకాలం పూర్తి అయ్యేలోపు డివిషన్లో ఉన్న ప్రధాన సమస్యలను సాధ్యమైనంత వరకు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. పార్కుల అభివృద్ధి కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి అదనంగా నిధులు మంజూరు చేసి అందులో కావాల్సిన మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్క్ సభ్యులు బీరప్ప, రాంరెడ్డి, సాయి కిరణ్ గౌడ్, సుధాకర్ రెడ్డి, బాలస్వామి, రామ్ రెడ్డి, ఎస్. రమేష్, సంగప్ప, కృష్ణారెడ్డి, కాలనీ యువకులు రామ్ రెడ్డి, కృష్ణారెడ్డి లు పాల్గొన్నారు.

# సాంకేతిక విజ్ఞానం కత్తితో సమానం

**- టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ,**

**క్రమశిక్షణ.. ఏకాగ్రతతోనే ఉన్నత శిఖరాలు:**

**- ప్రొఫెసర్ వడ్డనం శ్రీనివాస్**

**సమాజంలో ఉత్తమునిలా ఎదగాలి**

**- ఎంఈవో గురవారావు,**




చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఘనంగా కృష్ణవేణి హై స్కూల్ 17వ వార్షికోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి, ఫిబ్రవరి 12 పట్టుదల.. క్రమశిక్షణ.. ఏకాగ్రతలతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడం సాధ్యమవుతుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వడ్డనం శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ఎంఈవో గురవారావులు అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డులోని ఎస్ఎం రెడ్డి ఫంక్షన్ హాల్ లో కృష్ణవేణి హై స్కూల్ 17వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వడ్డనం శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ఎంఈవో గురవారావులు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వడ్డనం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఉన్నతంగా ఆలోచించాలని సూచించారు.



పట్టుదల, క్రమశిక్షణతో పాటు సమయ పాలనతో కూడిన విద్య అవసరమన్నారు. పుస్తక జ్ఞానంతో పాటు జీవన నైపుణ్యాలను నేర్చుకోవాలన్నారు. సమాజంలో పిల్లల నడవడికలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. ఇప్పుడు సమయాన్ని వృధా చేస్తే భవిష్యత్తులో బాధపడాల్సి వస్తుందన్నారు. సాంకేతిక విజ్ఞానం కత్తితో సమానం- టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీసాంకేతిక విజ్ఞానం కత్తితో సమానమన్నారు. కత్తి రెండు స్వభావాలు కలిగి ఉంటుందని, వైద్యుని చేతిలో కత్తి ఉంటే ప్రాణం పోస్తుందని, రౌడీ చేతిలో ఉంటే ప్రాణం తీస్తుందన్నారు. పిల్లలు సెల్ ఫోన్ వాడుతున్న విధానాన్ని చూసి మురిసిపోకండని తల్లిదండ్రులను హెచ్చరించారు. అందులో మంచి చూస్తున్నారా, చెడు చూస్తున్నారా గమనించాల్సిన విషయం తల్లిదండ్రుల పైన ఉందన్నారు. పిల్లలు ఏడిస్తే తల్లిదండ్రులే స్వయంగా మొబైల్ ను పిల్లలకు చేతులకు ఇస్తున్నారు. దీంతో పిల్లలు మొబైల్ చూస్తేనే తింటున్నారు, పడుకుంటున్నారన్నారు. చిన్నతనం నుంచే పిల్లలకు సమయపాలన బోధపడేలా చేయాలని సూచించారు. తల్లిదండ్రులే సినిమాలు, సీరియల్ ఉంటూ వాటికి అతుక్కుపోతుంటే, పిల్లలు మాత్రం వాళ్లను అనుకరించకుండా పోతారా అని హెచ్చరించారు. పిల్లల ముందే తల్లిదండ్రులు గొడవపడితే వాళ్ళ మనస్తత్వం మారే అవకాశం ఉందని, పిల్లలు తప్పు దోవ పట్టే అవకాశం లేకపోలేదన్నారు. పిల్లల ముందు తల్లిదండ్రులు గౌరవం కాపాడుకోవాలనన్నారు. సమాజంలో ఉత్తమునిలా ఎదగాలి- మండల విద్యాధికారి గురవారావుడిగ్రీ వస్తే సమాజం విద్యావంతుడనిగా గుర్తిస్తుందని, సంస్కారవంతునిగా మెలిగితేనే సమాజంలో ఉత్తముడిగా ఎదుగుతావని మండల విద్యాధికారి గురవారావు అన్నారు. కార్యాచరణ, ప్రణాళికతోనే నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. నీకు ఇష్టమైన లక్ష్యంతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించడం సాధ్యమవుతుందన్నారు. అనంతరం చిన్నారులు,విద్యార్థులు నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. చిన్నారుల నృత్యాలకు తల్లిదండ్రులు మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి హై స్కూల్ చైర్మన్ గుత్త గోపాల్ రెడ్డి, కరస్పాండెంట్ కవిత, ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కులగణన నమోదు గడువు పొడిగించడం సర్కారు నిబద్ధతకు నిదర్శనం

**తమ సూచన మేరకు, ప్రభుత్వం ఈ దిశగా ముందడుగు వేయడాన్ని స్వాగతిస్తున్నాం......**

**బీసీల సరైన లెక్కలను తేల్చడానికై ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ప్రజలకు పిలుపు**

**-దాసు సురేశ్ -వ్యవస్థాపక అధ్యక్షులు**

**బీసీ-రాజ్యాధికార సమితి...**

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి...

తెలంగాణ కులగణన నివేదికలో తప్పులు దొర్లాయి అంటూ,బీసీల జనాభాను 5% మేరకు తగ్గించి చూపారన్న తమ ఆవేదనకు అనుగుణంగా ప్రభుత్వం కులగణన కోసం గడువు పొడిగించడాన్ని స్వాగతిస్తున్నామని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ ఒక ప్రకటనలో తెలిపారు..కులగణన ఫలితాలు, రాష్ట్ర జనాభావాస్తవ అంచనాలకు అనుగుణంగా లేదన్న తమ డిమాండ్ పై స్పందించి సంబంధిత మంత్రి పొన్నం ప్రభాకర్ గతవారం సెక్రటేరియట్లో బీసీ నాయకుల,మేధావుల కీలక సమావేశాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా దాసు సురేశ్ తెలియజేసారు. తమ సూచనల మేరకు కులగణన సర్వేలో నమోదు చేసుకోని ప్రజలు మరలా తమ వివరాలను పొందుపరిచే విధంగా, ప్రభుత్వం 10 రోజులపాటు అవకాశాన్ని కల్పించటాన్ని దాసు సురేష్ స్వాగతించారు. కుల గణన వివరాలను,మంత్రివర్గ తీర్మానంతో పాటు నివేదికను చట్టబద్ధం చేస్తామన్న ప్రభుత్వ నిర్ణయం పట్ల రాష్ట్రవ్యాప్త బీసీల పక్షాన అభినందించారు . బీసీల రిజర్వేషన్లను చట్టబద్ధంగా 42%మేరకు పెంచిన తర్వాతనే, స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వాన్ని




డిమాండ్ చేశారు. తెలంగాణ కులగణన నివేదిక, జాతీయస్థాయి జన కుల గణనకు ప్రాతిపదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో కేంద్రంపై సైతం దేశవ్యాప్త కులగణన నిర్వహించడానికి ఒత్తిడి పెరగనున్నదని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 42 % బీసీల రిజర్వేషన్లను చట్టబద్ధంగా సాధిస్తే అసెంబ్లీ, పార్లమెంటులో సైతం బీసీలకు రిజర్వేషన్లను సాధించే మార్గం సుగమం అవుతుందని తెలిపారు. అంతిమంగా బీసీలకు రాజ్యాధికారాన్ని, చట్టసభల్లో రిజర్వేషన్లను సాధించడమే తన అభిమతం అని దాసు సురేశ్ ఉద్ఘాటించారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని ప్రభుత్వ ఉద్యోగిని మృతి

**ప్రమాద హెచ్చరికలు లేకుండా రోడ్డు పనులు నిర్వహిస్తున్నటువంటి కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకోవాలి.**

**కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన మా టీచర్ని కోల్పోయాం.**

**మా టీచర్ కు న్యాయం జరగాలని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రుల గ్రామస్తుల నిరసన.**

మోత్కూర్ వార్తా మిర్రర్ ఫిబ్రవరి 13

మోత్కూరు మండలం దాచారం గ్రామ ప్రజలు విద్యార్థులు జబీనా టీచర్ మృతికి నిరసనగా పాటిమెట్ల ఎక్స్ రోడ్ వద్ద భారీ రాస్తారోకో చేయడం. విద్యార్థుల తల్లిదండ్రులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల జబీనా మృతి చెందిందని వారికి తగిన న్యాయం చేయాలని పాలడుగు స్కూలు విద్యార్థులు పాలడుగు గ్రామ వద్ద అలాగే దాచారం గ్రామస్తులు పాటిమెట్ల %ఇ% రోడ్డు వద్ద ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జబీనా మృతికి కారణమైనటువంటి వాహనాన్ని పోలీసులు త్వరగా పట్టుకొని సీజ్ చేయాలని నిందితులకు శిక్ష పడాలి అని వారు డిమాండ్ చేసినారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ప్రమాద హెచ్చరికలు లేకుండా రోడ్డు పనులు నిర్వహిస్తున్నటువంటి కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అడ్డగూడూరు మండల పరిధిలోని చౌల్లరామారం-బొడ్డుగూడెం గ్రామాల మధ్య నూతనంగా ఏర్పాటు చేస్తున్న టోల్గేట్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి చెందింది. మోత్కూరు మండలం దాచారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ టీచర్గా



మహ్మద్ కుదిసియా జాబిన్ బేగం (54) పనిచేస్తున్నారు. అడ్డగూడూరు హైస్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి హాజరయ్యేందుకు తన స్కూటీపై వస్తుండగా మార్గమధ్యంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందింది. మా టీచర్ మృతికి కారణమైనటువంటి వాహనాన్ని గుర్తించి తగిన శిక్ష పడే విధంగా పోలీస్ కోరడమైనది. లేనియెడల విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు జాబిన్ బేగం మృతికి కారణం అయినటువంటి వారికి శిక్ష పడే వరకు ధర్నా నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గుట్ట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్)ఫిబ్రవరి 12

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామ శివారు ప్రాంతంలో గుట్టపై వెలసిన గుట్ట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవం మాఘ పౌర్ణమి బుధవారం రోజున పండితులు శ్రీపాద లక్ష్మీ నరసింహ శాస్త్రి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. అనంతరం అందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. దాతల సహాయంతో భక్తులందరికీ అన్నదానం నిర్వహించారు.. ఇటిక్యాల, రేగుంట, రామారావు పల్లె, సాతారం వివిధ గ్రామాల నుండి భక్తులు హాజరైనారు... ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఖయ్యూం, గ్రామ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు...

## రాష్ట్ర స్థాయి సైన్స్ సదస్సుకు ఎంపికైన కుమ్మరి పల్లి ప్రధానోపాధ్యాయులు



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 12

ఫిబ్రవరి 28 జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి సైన్స్ సదస్సుకు జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని కుమ్మరి పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్ ఎంపికైనట్లు జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ తెలిపారు. “మన చుట్టూ ఉన్న ప్రపంచం లో విజ్ఞాన శాస్త్రం” అనే అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా పరిశోధన పత్రాలు ఆహ్వానించగా జగిత్యాల జిల్లా నుండి అభయ్ రాజ్ రూపొందించిన పరిశోధన పత్రం ఎంపిక కాగా, ఈ నెల 28న రాష్ట్ర విద్యా శిక్షణా పరిశోధన సంస్థ నందు తాను రూపొందించిన “ప్రయోగశాలగా వంటశాల” పరిశోధన పత్రం ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము, మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, పీఆర్ టీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రమేష్, మండల అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, తదితరులు అభినందించారు.



## రవిదాస్ మహారాజ్ కి ఘన నివాళులు అర్పించిన గోపి రజక

హైదరాబాద్, ఫిబ్రవరి 12(వార్త మిర్రర్):

ఆధ్యాత్మిక సన్యాసిగానే అంటరానివారి కోసం ఉద్యమాన్ని నడిపారు. వారి సాంఘిక విముక్తి కోసం కృషిచేశారు. సామాన్యులే కాదు, శ్రీకృష్ణుని ఆరాధకురాలయిన అంత:పురవాసి మీరాబాయి లాంటి వారెందరో వెంటనడిచారు.కాశీవద్ద సీర్ గోవర్ధనపురం అనే గ్రామంలో, మాఘపూర్ణిమ రోజున చర్మకార కుటుంబానికి చెందిన కలసాదేవి, సంతోఖ్స్ దంపతులకు క్రీ.శ 1377లో సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ జన్మించారు. హైదరాబాద్ నల్లకుంట శతాబ్ది భవనంలో బుధవారం ఆయన విగ్రహానికి పూలమాల వేసి 647వ జన్మదినం సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించిన వారిలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర కోశాధికారి ఓరుగంటి వెంకటయ్య, సమ్మెట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## బడ్జెట్ స్కూల్ మెనేజ్మెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జలంధర్ రెడ్డిని సన్మానించిన డా. ర్యాకల శ్రీనివాస్

భువనగిరి, ఫిబ్రవరి 12(వార్త మిర్రర్):

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్, డా. పగిడాల జలందర్ రెడ్డి ఇటీవల బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వారిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన డా, ర్యాకల శ్రీనివాస్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడ్జెట్ పాఠశాలల యొక్క సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని కోరారు, భవిష్యత్తు లో మరెన్నో పదవులను పొందాలని కోరుకున్నారు.



## తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల జిల్లా ఫోరం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీడీఓ శర్మ

మిర్యాలగూడ ఫిబ్రవరి 12:-( వార్త మిర్రర్)

మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం క్యాలెండర్లను ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ, ఎంపీఓ మాతంగి రమేష్, కార్యాలయ సూపరింటెండెంట్ పి.కరుణాకర్ రావు, నల్లగొండ జిల్లా ఫోరం సంయుక్త కార్యదర్శి సోమిడి గాయత్రి, కలిసి క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజర్ పెసర యాదగిరి, పంచాయతీ కార్యదర్శులు మాధవరెడ్డి, శ్రీకాంత్, విజయ్, మహేష్, శ్రీను, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ఫిబ్రవరి 12:- కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి,టిపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు బుధవారం మిర్యాలగూడ మండల పరిధిలోని ఎంపీటీసీ స్థానాలైన అవంతిపురం, ఆలగడప, రాయినిపాలెం, కాల్వపల్లి, ఉట్లపల్లి, తకెళ్ళపాడు, తడకమళ్ళ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి గ్రామాల్లో సమస్యలను నాయకుల సమస్యలను, కార్యకర్తలు సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు.పార్టీకి, నాయకులకు బలమైన పునాదులు కార్యకర్తలు, కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క నాయకుడిదన్నారు. అందుకే వారి వద్దకే వచ్చి వారి సమస్యలు తెలుసుకోవాలని నిర్ణయించుకున్నామన్నారు.కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతీ కార్యకర్తను గుర్తిస్తామనీ వారికి అండగా ఉంటామని అన్నారు. సేకరించిన సమస్యలను జిల్లా ఇంచార్జీ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర ఆర్ అండ్ బి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్గొండ ఎంపి కుందూరు రఘువీర్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ కు అందరి సహాయ సహకారాలతో ప్రతీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సమస్యలను పరిష్కరించేలా చేస్తామని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతీ పేద వాడికి అందించే విధంగా కృషి చేస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కావడానికి ఏవిధంగా కష్టపడి పనిచేసారో అదే విధంగా రానున్న స్థానిక ఎన్నికల్లో కూడా పని చేసి కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయం అందించాలని కోరారు.సమావేశంలో మాజీ జడ్పీటీసీ లు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, వార్డ్ మెంబెర్స్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఇచ్చిన హామీలను అమలు పరచలేక స్థానిక సంస్థల ఎన్నికలను దాటేస్తున్న ప్రభుత్వం

### ప్రభుత్వ తీరుపై డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మండిపాటు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీ లు అమలు చేయలేక ప్రజల వ్యతిరేకత నుంచి తప్పించుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. 6 గ్యారంటీలు అమలు చేస్తున్నామని గ్యాస్, ఉచిత కరెంటు, రైతు భరోసా, అరకొర అమలు చేస్తూ అమలు చేస్తున్నామని ప్రకటనలకే ఖర్చు చేస్తుంది ప్రభుత్వం అని అన్నారు. కులగలను సర్వే కూడా సక్రమంగా నిర్వహించలేని ప్రభుత్వం ప్రతిపక్ష బిఆర్ఎస్ ఎదురు దాడిలో తట్టుకోలేక సర్వేని ఫిబ్రవరి 16 నుంచి మళ్లీ నిర్వహిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి నేడు మద్యం ధరలే కాదు, రవాణా చార్జీలు పెంచుతూ, నిత్యవసర వస్తువులను పెంచుతూ, సామాన్య కుటుంబ బతకడానికి కావలసిన వస్తువులన్నీ పెంచి ప్రభుత్వ ఆదాయాన్ని ఢిల్లీకి కట్టబెట్టాలని చూస్తుంది ఈ ప్రభుత్వమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వృద్ధాప్య పింఛన్లు 4000/గృహిణిలకు నెలకు 2500/ విద్యార్థినిలకు స్కూటీలు, కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం, తో పాటు కెసిఆర్ అమలుపరిచిన అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్ముతారని గుర్తించుకోవాలని అన్నారు. ఏ ఏ ఎలక్షన్లు వచ్చిన మీ బస్వాసుర హస్తాన్ని ప్రజలు బొంద పెడతారని అన్నారు



## ఎమ్మెల్యే బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

దేవరకొండ ఫిబ్రవరి 12 వార్త మిర్రర్ దేవరకొండ మండల పరిధిలోని కమలాపూర్ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు అనుపటి లక్ష్మయ్య, నర్ర వెంకటయ్య, మాచర్ల శ్రీనివాస్,నర్ర శోభన్ బాబు తో పాటు 20 మంది టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు టీఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,మాజీ ఎంపిటిసి మల్లేపల్లి జీవన్ రెడ్డి,లీల రవికాంత్ రెడ్డి, టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్ జిల్లా కన్వీనర్ నర్ర బాలు,మాజీ సర్పంచులు సత్యం,నరియా నాయక్, కొర్ర శంకర్,మాజి ఎంపీటీసీ బిక్కు నాయక్,మాజీ ఉపసర్పంచ్ రేపని పద్మ యాదయ్య, సివర్ల మధు యాదవ్,కోటి యాదవ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దుబ్బ చరణ్ ,నల్లగాసు నర్సింహా,వుల్లంకొండ కృష్ణ, రేపని శ్రీను, నర్రా కిషోర్, నల్లగాసు వినోదు,నర్ర విశ్వేశ్వర్, జాజాల ప్రశాంత్, కోట్ర శ్రీను,నల్ల పెద్దయ్య, గండికోట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌లో బెస్ట్ సెల్లింగ్ కారు మారుతి వ్యాగన్-ఆర్..!

కరోనాకు ముందుతో పోలిస్తే.. తర్వాతీ కాలంలో ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ పర్సనల్ మొబిలిటీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. సాధ్యమైనంత మేరకు స్పేసియస్‌గా, ఎక్కువ మంది ప్రయాణించడానికి వీలుగా ఉండే ఎస్‌యూవీ కార్ల కొనుగోళ్లకు మొగ్గుతున్నారు. గతేడాది 2022లో అమెరికన్లు ఫోర్డ్ ఎఫ్ సిరీస్ ఎస్ యూవీ కార్లపై మోజు పెంచుకున్నా.. తర్వాత ఇండియాలో బెస్ట్ సెల్లింగ్ కారుగా మన మారుతి వ్యాగన్-ఆర్ నిలిచింది. భారత్ మొదలు అగ్రరాజ్యం అమెరికా, బ్రిటన్, చైనా, జర్మనీ దేశాల్లో అత్యధికంగా అమ్ముడైన కార్ల వివరాలు తెలుసుకుందామా.. !

### ఫోర్డ్ 'సీ' సిరీస్ కార్లపైనే అమెరికన్ల మోజు

అగ్రరాజ్యం అమెరికాలో ప్రపంచ ప్రఖ్యాతి చెందిన కార్ల తయారీ సంస్థ ఫోర్డ్.. ఎఫ్ సిరీస్ కార్లపై అమెరికన్లు మనస్సు పారేసుకున్నారు. 2022లో అత్యధికంగా ఫోర్డ్ 'ఎఫ్' సిరీస్ కార్లు సొంతం చేసుకున్నారు. 2021తో పోలిస్తే గతేడాది (2022)లో 9,08,921 కార్లు అమ్ముడయ్యాయి. 2021లో 8,94,757 కార్లు సేల్ అయ్యాయి. 2022లో ఎస్‌యూవీ కార్లు 8,61,256 అమ్ముడు పోయాయి.

## ఎస్‌సీఆర్‌కి 465 కోట్ల ఆదాయం

హైదరాబాద్ , మే 9 : దక్షిణ మధ్య రైల్వే(ఎస్‌సీఆర్) అంచనాలకుమించి రాణిస్తున్నది. గత నెలలో ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా రూ.465.38 కోట్ల ఆదాయం సమకూరినట్టు రైల్వే అధికారులు తెలిపారు. ఒక నెలలో ఇంతటి స్థాయిలో ఆదాయం రావడం ఇదే తొలిసారని రైల్వే ఉన్నతాధికారులు తెలిపారు. ఏప్రిల్ 2023లో 2.19 కోట్ల మంది ప్రయాణికులు రైల్వేను వినియోగించుకున్నారు. క్రితం ఏడాది ఇదే నెలలో 1.72 కోట్ల మంది ప్రయాణికులతో పోలిస్తే 27.10 శాతం అధికమని పేర్కొంది. రోజు నడిచే రైళ్లతోపాటు 65 ప్రత్యేక రైళ్లు ప్రవేశపెట్టడం కూడా ఆదాయం పెరగడానికి దోహదం చేసినట్టు తెలిపారు. అలాగే 11.298 మెట్రిక్ టన్నుల సరుకు రవాణా చేసింది. తద్వారా రూ.1,106 కోట్ల ఆదాయం ఆర్జించింది.

## పెన్నార్‌కు 682 కోట్ల ఆర్డర్

హైదరాబాద్, మే 9:పెన్నార్‌కు మరో రూ.682 కోట్ల విలువైన ఆర్డర్లు ఆకట్టుకోగలిగింది. ఈ ఆర్డర్లు టాటా స్టీల్, హిందుస్థాన్ కోకాకోలా, ఏపీఐ స్కాడ్ ప్రాసెసింగ్, జిమ్ ల్యాబోల నుంచి వచ్చాయని పేర్కొంది. అలాగే రైల్వే వర్టికల్‌కు ఐసీఎఫ్, రైట్స్, ఒరియంటల్, ఎస్‌సీఆర్, ఈసీఆర్‌ల నుంచి ఆర్డర్లు వచ్చాయని వెల్లడించింది.



## విద్యా రంగ సమస్యలు పరిష్కరించే వరకు పోరాడుతాం

### ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్

దేవరకొండ ఫిబ్రవరి 12 వార్త మిర్రర్ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మండల మహాసభకు ముఖ్యఅతిథిలు గా హాజరై వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గోంగూడ అక్కడే ఉన్నాయని విద్యార్థులకు అందవలసిన స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ మెంట్ బకాయిల విడుదల చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ విద్యార్థుల పైన సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారంలోకి రాకముందుకు రేవంత్ రెడ్డి సర్కార్ విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి పెడతామని చెప్పిన ముఖ్యమంత్రి కనీసం ఇంతవరకు తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోమద్యం శాఖ మంత్రి వున్నాడు కాని విద్యాశాఖ మంత్రి లేనటువంటి పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో దాపురించిందని తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదర్శ పాఠశాలలో జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని గత ప్రభుత్వం గొప్పలు చెప్పి పేద మధ్యతరగతి విద్యార్థులకు మధ్యాహ్న భోజన అందిస్తామని చెప్పి మర్చిపోయిందని అందుకనే గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వాన్ని సాగనంపారని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని చెప్పేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈనెల 19,20



తేదీలలో నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే జిల్లా మహాసభలో నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం కోసం నల్గొండ పట్టణ కేంద్రంలో జరిగే 45వ మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. అనంతరం నూతన మండల కమిటీని అధ్యక్ష కార్యదర్శి లను 18 మందితో ఏకగ్రీవంగా కమిటీ ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులు ఆర్ చరణ్,ఆర్ రాజేష్, డివిజన్ అధ్యక్షులు రామవత్ లక్ష్మణ్,ప్రమీల,అంజలి,అఖిల, సంతోష్, తరుణ్, ధత్తు,మునేష్, అఖిల్, అనూష,నందిని,కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

## పెరుగుతున్న ప్రీమియంలపైనే దిగులు

### జీవిత బీమా పాలసీదారుల మనోగతంపై సర్వే



న్యూఢిల్లీ, మే 9: పాలసీదారులకున్న ఆందోళనల్లో పెరుగుతున్న జీవిత బీమా ప్రీమియం మొత్తాలే ప్రధానమైనవని ఓ సర్వేలో తేలింది. జీవిత బీమా కొనుగోలు నిర్ణయాన్ని ముఖ్యంగా మూడు అంశాలు ప్రభావితం చేస్తున్నట్టు మంగళవారం విడుదలైన ఈ సర్వే నివేదిక పేర్కొన్నది. అవసరాలు, ఆర్థిక పరిమితులు, స్థోమతల ఆధారంగా జీవిత బీమాపై పాలసీదారులు ఓ నిర్ణయానికి వస్తున్నట్టు హన్సా రిసెర్చ్ తెలిపింది. దేశవ్యాప్తంగా దాదాపు 3,300 మంది జీవిత బీమా పాలసీదారుల అభిప్రాయాలను సేకరించి ఈ నివేదికను హన్సా తయారు చేసింది. కాగా, ఏ సంస్థలోనైతే బీమాను తీసుకున్నామో.. ఆ కంపెనీ సహకరించకపోవడం వల్ల కూడా పాలసీలను కొనసాగించలేకపోతున్నట్టు 22 శాతం మంది చెప్పడం గమనార్హం. ఇక ప్రతీ 10 మంది పాలసీదారుల్లో 8 మంది కనీసం 6 నెలలకోసారైనా బీమాను కొన్న తర్వాత తమ ఏజెంట్‌ను కలుసుకోవాలని కోరుకుంటున్నారు. డిజిటల్, ఆన్‌లైన్ విధానాలపై పాలసీదారుల్లో ఉన్న అవగాహన రాహిత్యం కూడా జీవిత బీమా కొనుగోళ్లలో ప్రధాన అడ్డంకిగా మారుతున్నది. మొత్తానికి బీమా పాలసీల ప్రీమియంలు అందుబాటు ధరల్లో ఉండాలని మెజారిటీ ప్రజానీకం కోరుకుంటున్నట్టు తాజా సర్వే స్పష్టం చేసింది.

### ఐఆర్డీఏఐ నిర్ణయంపై హర్షం

జీవిత బీమా పాలసీలపై తీసుకున్న రుణాల చెల్లింపులను క్రెడిట్ కార్డుల ద్వారా చేయడాన్ని ఐఆర్డీఏఐ నిషేధించడంపట్ల బీమా కంపెనీలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నిర్ణయం వల్ల పాలసీదారులు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా ఉంటారని అభిప్రాయపడ్డాయి. బీమా రంగ రెగ్యులేటర్ ఐఆర్డీఏఐ ఇటీవల.. బీమా పాలసీలపై తీసుకున్న రుణాలకు సంబంధించి పాలసీదారులు క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లిస్తే అంగీకరించవద్దని ఆదేశించిన విషయం తెలిసిందే.

## గ్లోబల్ మార్కెట్లోకి పోకో ఎఫ్5 ప్రో.. ఇవీ స్పెషిఫికేషన్స్..!



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ పోకో.. తన ఎఫ్ సిరీస్ 'పోకో ఎఫ్5 ప్రో 5జీ ఫోన్‌ను గ్లోబల్ మార్కెట్లో ఆవిష్కరించింది. ఒక్టాకోర్ క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8ం జెన్ 1 ఎస్వోసీ ప్రాసెసర్, 120 హెర్ట్జ్ అమోలెడ్ డిస్ ప్లే విత్ సపోర్ట్ ఫర్ డోల్బీ విజన్ టెక్నాలజీతో వస్తున్నది. ఈ ఫోన్ ట్రిపుల్ రేర్ కెమెరా యూనిట్ కలిగి ఉంటుంది. 5160 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ విత్ సపోర్ట్ 67 వాట్ల వైర్డ్ టర్బో చార్జింగ్ అండ్ 30 వాట్ల వైర్ లెస్ చార్జింగ్ తో వస్తుంది. పోకో ఎఫ్5 ప్రో 5జీ ఫోన్ 8జీబీ రామ్ విత్ 256 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ వేరియంట్ దాదాపు రూ.36,000 (449 డాలర్లు) పలుకుతుంది. 12 జీబీ రామ్ విత్ 256 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.41,000 (499 డాలర్లు), టాప్ ఎండ్ మోడల్ 12 జీబీ రామ్ విత్ 512 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ వేరియంట్ ఫోన్ సుమారుగా రూ.45 వేలు (549 డాలర్లు) పలుకుతుంది. గ్లోబల్ మార్కెట్లో ఎర్లీ బర్డ్ ఆఫర్ కింద ఈ ఫోన్లు 429 డాలర్లు, 449 డాలర్లు, 499 డాలర్లకు లభిస్తాయి. బ్లాక్, వైట్ కలర్ ఆప్షన్లలో ఈ ఫోన్ లభిస్తుంది. ఈ ఫోన్‌ను భారత్ మార్కెట్లో ఎప్పుడు ఆవిష్కరిస్తారన్న సంగతి వెల్లడించలేదు. అయితే, పోకో ఎఫ్5 5జీ ఫోన్ ఇప్పటికే భారత్ మార్కెట్లోకి వచ్చేసింది. 8జీబీ రామ్ విత్ 256 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ వేరియంట్ ధర రూ.29,999 పలుకుతున్నది.

### ఇవీ పోకో ఎఫ్5 ప్రో 5జీ స్పెషిఫికేషన్లు

పోకో ఎఫ్5 5జీ ఫోన్‌లో మాదిరిగానే పోకో ఎఫ్5 ప్రో 5జీ ఫోన్‌లో కూడా సిమ్, సాఫ్ట్ వేర్, డిస్ ప్లే స్పెషిఫికేషన్లు ఉంటాయి. డ్యుయల్ (సిమ్) పోకో ఎఫ్5 ప్రో 5జీ ఫోన్ ఆండ్రాయిడ్ 13 బేస్డ్ ఎంఐయూఐ 14 వర్షన్‌పై పని చేస్తుంది. 6.67-అంగుళాల డబ్ల్యూక్యూహెచ్ డీ ం (1,440ఐ3,200 పిక్సెల్స్) ఫ్లో అమోలెడ్ డిస్ ప్లే విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్‌తో వస్తున్నది. 240 హెర్ట్జ్ టచ్ శాంప్లింగ్ రేట్, 1400 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ కలిగి ఉంటది. పోకో ఎఫ్5 5జీ ఫోన్ ట్రిపుల్ రేర్ కెమెరా యూనిట్ తో వస్తున్నది. 64-మెగా పిక్సెల్ సెన్సర్, 8-మెగా పిక్సెల్ సెన్సర్ విత్ అల్ట్రా వైడ్ లెన్స్, 2-మెగా పిక్సెల్ సెన్సర్ విత్ మాక్రో లెన్స్ కెమెరాలు ఉంటాయి. సెల్ఫీల కోసం 16-మెగా పిక్సెల్ కెమెరా సెన్సర్ ఉంటుంది. పోకో ఎఫ్5 5జీ ఫోన్ మాదిరిగానే కనెక్టివిటీ ఆప్షన్లు ఉంటాయి.

## 200 కోట్లతో జడ్చర్ల ప్లాంట్ విస్తరణ

### ఈటో ఎండీ పవన్ చావలి




హైదరాబాద్, మే 9: రాష్ట్రానికి చెందిన విద్యుత్ ఆటోల తయారీ సంస్థ 'ఈటో' టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నది. దేశీయంగా ఈ ఆటోలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని వచ్చే ఏడాది 10 వేల యూనిట్ల వాహనాలను విక్రయించాలని లక్ష్యం గా పెట్టుకున్నది. ఇందుకోసం జడ్చర్ల వద్ద ఉన్న ప్లాంట్ సామర్థ్యాన్ని రెండింతలు పెంచడానికి రూ.200 కోట్ల మేర పెట్టుబడి పెట్టనున్నట్టు ఈటో మేనేజింగ్ డైరెక్టర్ పవన్ చావలి తెలిపారు. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 1,500 యూనిట్ల ఆటోలను విక్రయించిన సంస్థ..వీటిలో హైదరాబాద్ రోడ్లపైన 300 వరకు వాహనాలు దూసుకుపోతున్నాయి. ప్రస్తుతం ఈ యూనిట్‌లో నెలకు 300 నుంచి 400 వాహనాలు ఉత్పత్తి అవుతున్నాయి.

### మరో రెండు వాహనాలు

వచ్చే ఏడాదిలోగా మరో రెండు వాహనాలను విడుదల చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. దీంట్లో ఏడు సీట్ల కెపాసిటీ కలిగిన ఈ-ఆటోతోపాటు మినీ బస్సు కూడా ఉన్నది. ప్రస్తుతం సంస్థ రూ.3.5 లక్షలు మొదలుకొని రూ.4 లక్షల లోపు ధర కలిగిన ఆటోలను దేశీయంగా విక్రయిస్తున్నది. మరోవైపు, మహిళా సాధికారిత లక్ష్యంగా సంస్థ కీలక నిర్ణయం తీసుకున్నది. మహిళలకు ఉపాధి కల్పించడమే ప్రధాన ధ్యేయంగా హైదరాబాద్‌లో 200 మందికి పైగా మహిళలకు ఈ-ఆటోలు నడపడంపై ప్రత్యేకంగా శిక్షణ కూడా ఇస్తున్నట్టు చెప్పారు. త్వరలో వీరు డ్రైవింగ్ లైసెన్స్ పొంది హైదరాబాద్‌లో ఈ ఆటోలు నడపనున్నారు. ఇప్పటికే ఇలాంటి కార్యక్రమంగా గుజరాత్‌లో చేపట్టింది.

### తెలంగాణ ఈవీ పాలసీ భేష్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈవీ పాలసీ భేషుగ్గావున్నదని పవన్ వెల్లడించారు. ఇప్పటికే ఇక్కడ దేశీయ, అంతర్జాతీయ సంస్థలు తమ యూనిట్లను నెలకొల్పుతున్నాయని, ముఖ్యంగా ప్రత్యేక క్లస్టర్‌లో వాహనాలు ఉత్పత్తి అవుతున్నాయన్నారు. కాలుష్య ఉద్గారాలను తగ్గించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆశాజనకంగా ఉన్నాయని చెప్పారు.